**అడల్ట్స్ ఓన్లీ కథ A**


## పున్నమి రేయి..

ఆ తొలిరాత్రి వాళ్ల జీవితంలో వెన్నెలలు కురిపించేందుకు సమాయత్తమవుతోంది. గది నిండా అలంకరించబడిన పూల సౌరభాలు వింత మైకానికి లోను చేస్తున్నాయి. చల్లదనం పరుచుకున్న ఆ గది కిటికీ తెరల నుండి సన్నగా ప్రసరిస్తున్న నిండుపున్నమి పండువెన్నెల్ని తిలకిస్తూ ఆమె రాకకోసం ఎదురుచూస్తున్నాడు రాఘవ.

అగరొత్తుల గుబాళింపులతో, ప్లేట్లలో అమర్చిపెట్టిన స్వీట్లు, రకరకాల పళ్లు శోభనం గది సొగసుల్ని ప్రస్ఫుటం చేస్తున్నాయి.

ప్రమద-అమెరికాలో చదువుకొని వచ్చిన అమ్మాయి. ఊహించని విధంగా తనని ఆమె జీవితంలోకి ఆహ్వానించింది. ఇప్పటికీ ఆమెలోని హుందాతనం రాఘవను కట్టడి చేస్తూనే ఉంటుంది.

ఆ నడక...చూపుల్లోని చురుకుదనం, శరీరంలోని అంగాలన్నీ కొలతలకు అనుగుణంగా ఏర్చికూర్చి తీర్చబడిన ఆమె రూపంలోని సొగసు అంత తొందరగా తనలాంటి అనామకుడి సొంతం కావడం చాలా అరుదు.




కటుకోజ్వల మనోహరాచారి

# పున్నమి రేయి

అయినా అది ఊహించని పరిణామమే!

చాలారోజుల ప్రయత్నం తర్వాత ఆమె స్థాయికి ఒక మెట్టు పైనున్న వ్యక్తితో పెళ్లికి సిద్ధపడి, చివరిక్షణంలో మనసు మార్చుకొని తనను పెళ్లాడతాననడం... తనతోపాటు ఇంట్లో వాళ్లనూ విస్మయానికి గురి చేసింది.

రాఘవ గది తలుపుల వైపు చూశాడు. ఆమె రావడానికి ఇంకా టైం పడుతుందనుకొని, కిటికీ తెరల్ని పక్కకి జరిపి బయట పిండారబోస్తున్న వెన్నెల వెలుగుల్ని తిలకిస్తున్నాడు. అతని ఆలోచనలన్నీ ఆమె చుట్టే పరిభ్రమిస్తున్నాయి.

ప్రమద తనకు మేనమామ కూతురే అయినా తనెప్పుడు 'బావా' అని పిలవలేదు. ఆమె స్థాయిలో ఏపాటికీ కొరగాని తను ఓ అనామకుడిగా వాళ్లింట్లో చేరాడు. తను ఇంటర్మీడియట్ చేస్తున్న వయసు నాటికే తల్లిదండ్రుల్ని కోల్పోయాడు. ఏ ఆధారమూ లేకపోవడంతో నగరంలో పేరున్న వ్యాపారవేత్త అయిన మేనమామ పంచన చేరాడు.

అప్పటికే ప్రమద అమెరికా ప్రయత్నాల్లో ఉంది. తను వాళ్లింట్లో అడుగుపెట్టాక కొద్దిరోజుల్లోనే ఆమె అమెరికా వెళ్లిపోయింది. ఈ ఆరేడు సంవత్సరాల్లో ఆమె ఒకేసారి ఇండియా వచ్చింది. నెలరోజులుండి మళ్లీ స్టేట్స్‌కి వెళ్లిపోయింది.

తను మాత్రం వాళ్లింట్లో ఉండి రెండుసార్లు విఫలమై చివరకు మెడిసిన్‌లో సీటు సంపాదించగలిగాడు. తన చిరకాల వాంఛ! మెడిసిన్ పూర్తి చేయాలనే లక్ష్యం తీరబోతోంది. అయినా ఆమె స్థాయిలో తను ఎంత మాత్రమూ గణనకు రాడు.

అప్పటికి ఎన్నో పెద్ద సంబంధాల్ని తిరస్కరించిందామె. చివరకు తండ్రి చూపించిన సంబంధాల్లోనే ఒకటి - నగరంలోనే ఉంటున్న గుణధీర్‌తో పెళ్లికి సిద్ధమైంది. అమెరికాలో ఉన్నతోద్యోగంలో ఉన్న గుణధీర్ అంతక్రితమే ప్రమదకు అమెరికాలో పరిచయమున్న వ్యక్తి.

మరో వారంలో గుణధీర్‌తో ఆమె పెళ్లి. అంతలోనే ఏకాఏకిన ఆమె తన నిర్ణయం మార్చుకుంది.

ఇండియాలో ఉన్న కొద్దిపాటి రోజుల్లో తన పట్ల సరిగా గుర్తింపు కూడా చూపని ఆమె, 'తను' అనేవాడు ఒకడు ఇంట్లో ఉన్నాడన్న ధ్యాస కూడా ఎరుగని ఆమె, అత్యవసరమైతే తప్ప అంతగా మాట్లాడని ఆమె.. ఒకే ఒక చిన్న సంఘటనతో ఏకంగా తనతో పెళ్లికే సిద్ధపడిన వైనం గుర్తొచ్చి చిన్నగా నవ్వుకున్నాడు రాఘవ.

రాత్రి తొమ్మిదైంది. ప్రమద ఇంకా గదిలోకి అడుగుపెట్టలేదు. తన సాన్నిధ్యంలో ఆమె శోభనం రాత్రిని పండించుకోబోయే స్థితికి దారితీసిన పరిణామాలు అతడి కళ్ల ముందు తిరుగాడుతున్నాయి.

★ ★ ★

ఆరోజు.. ఇంట్లో ఎవరూ లేరు.

గుణధీర్‌తో పెళ్లి కాన్సిల్ కావడంతో మరో సంబంధం చూడడానికని ఇంట్లో వాళ్లు వేరే ఊరెళ్లారు.

ఇంటిపట్టునే ఉన్న ప్రమద అప్పటి దాకా షాపింగుకని వెళ్లి సాయంత్రం వేళ తిరిగొచ్చింది.

క్రింద తన గదిలో రాఘవ చదువుకుంటున్నాడు. ఆమె అతని గదివైపు అతి మామూలుగా ఓ చూపు చూసి చకచకా మేడమెట్లెక్కి పైకి వెళ్లింది.

ఆమె వెళ్తుంటే అతను తల పైకెత్తి చూశాడు కిటికీలో నుండి. వెనుక నుండి చూసినా, ముందు నుంచి చూసినా వెంటనే కళ్లు తిప్పుకోనివ్వని ఒంపుసొంపుల వయ్యారం.

'ఎవర్ని చేసుకుంటుందో గానీ...' అతను గొణుక్కున్నాడు.

దృఢంగా.. అయిదడుగుల ఎనిమిదంగుళాల ఎత్తులో, పసిడి వన్నెల మిసిమిఛాయతో, వంపు తిరిగిన జఘన భాగం క్రిందకు దిగుతుంటే విశాలమై, ఉన్నతమై.. దానిపైన పొడవాటి జడ నాగుపాములా నడయాడుతుంది. విశాలంగా పరుచుకున్న ఆమె వీపు గోదావరి ఇసుక తిన్నెల్ని గుర్తుకు తెస్తుంటే, బలిష్టమైన పిక్కలు ఆమె నడకలోని రాజహంస లక్షణాల్ని ప్రస్ఫుటం చేస్తున్నాయి.

అతను ప్రయత్నపూర్వకంగా దృష్టిని మరల్చుకుంటూ పుస్తకంలో తల దూర్చాడు.

పైకి వెళ్లిన అయిదు నిముషాల్లోనే కెవ్వుకెవ్వున వినిపించింది ప్రమద కేక రెండుసార్లు. ఆ తర్వాత నిశ్శబ్దమైంది.

అతను ఉలిక్కిపడి గది నుండి వేగంగా బయటకొస్తూ మేడమెట్లెక్కి పైకి పరుగెత్తాడు. ఆమె గది తలుపు ముందు ఒక్కక్షణం ఆగాడు. లోనుండి ఎలాంటి శబ్దాలూ వినిపించడం లేదు.

అతను వెళ్లాలా వద్దా అన్నట్లు సంశయిస్తూ నెమ్మదిగా డోర్ నెట్టాడు. గడియవేసి లేకపోవడంతో వెంటనే తెరుచుకున్నాయి. అతను లోనికి అడుగుపెట్టి చుట్టూ చూశాడు. ఆమె కనిపించ

## అమాయకత్వం

కొంతమంది తారలు చాలా అమాయకంగా కన్పిస్తారు. అయితే వ్యవహారాలు నడపడంలో, మాట్లాడడంలో వీరిది అదొరకమైన స్టయిల్. ఇంతకీ ఇప్పుడెవరి గురించి చెబుతున్నారని అడుగుతున్నారా. ఆమె ప్రియాంకాచోప్రా. ఈ మాజీ అందాలసుందరి చెన్నై, ముంబయ్‌లలో బాయ్‌ఫ్రెండ్స్‌తో తెగ తిరుగుతోందని పత్రికలు రాస్తుంటే ఈమె మాత్రం 'నా సంగతి మీకెందుకు? మీకు వేరే పనిలేదా?' అంటూ విరుచుకుపడుతోంది.



లేదు. ఎప్పుడూ అడుగు పెట్టని ఆమె గది తాలూకు వాతావరణానికి అతనికి చిరు చెమటలు పట్టాయి.

ఇంతలో బాత్రూంలో నుంచి చిన్నగా ఆమె మూలుగు వినిపించింది.

అతనికేం చేయాలో పాలుపోలేదు. తను బాత్ రూంలో అడుగు పెట్టాలా? ఆమె ఏ స్థితిలో ఉందో..!? మొదలే ఆమె అందర్లాంటి యువతి కాదు. అతను కొంత తటపటాయిస్తూ బాత్రూం డోర్ తట్టి పిలిచాడు రెండు మూడుసార్లు. ఆమె నుండి ఎలాంటి రెస్పాన్సూ లేదు. అతనిలో ఏదో అనుమానం ప్రవేశిస్తుంటే డోర్ని కాస్త గట్టిగా నెట్టాడు. అది చటుక్కున తెరుచుకుంది.

ముందతని కళ్లు విభ్రమంతో పెద్దవయ్యాయి. తర్వాత ఆమె దుస్థితి అర్థమయ్యాక అతను మామూలుగా అవుతూ వెంటనే లోనికి అడుగుపెట్టాడు.

ప్రమద బాత్టబ్లో అస్తవ్యస్తంగా పడిపోయి ఉంది. తల నీళ్లలో మునిగి తేలుతుంటే అప్పటికే రెండు గుటకలు వేసింది.

అయితే..ఆమె శరీరం మీద నూలుపోగు లేదు.

ఏం జరిగిందో తెలియకున్నా ఆమె పరిస్థితి మాత్రం అర్థం చేసుకున్నాడతను. టబ్బులో పడిపోయినప్పుడు తలకు కాస్త గాయం కూడా అయినట్లుంది.

రాఘవ మరో ఆలోచన చేయకుండా ప్రమదను రెండు చేతులతో అందులో నుండి లేవనెత్తాడు. ఆమె బాత్టబ్ తాలూకు పర్ఫ్యూం అతని ముక్కుపుటాలను అదరగొట్టింది. అలాగే ఆమెను గదిలోకి తీసుకొచ్చి బెడ్మీద వెల్లకిలా పడుకోబెట్టాడు.

అరేబియన్ గుర్రం లాంటి పరిపుష్టమైన ఆమె నగ్న దేహం పోతపోసిన బంగారు విగ్రహంలా అతని కళ్లముందు మెరుస్తోంది.

ఆమె పూర్తిగా స్పృహ కోల్పోలేదు. చిన్నగా గొణుగుతోంది. షాక్ నుండి పూర్తిగా తేరుకోని ఆమె పెదాలు సన్నగా కంపిస్తున్నాయి. హిమశిఖరాన్ని తలపించే సమున్నత వక్షద్వయం, సాగరాన్ని తలపిస్తున్న ఆమె పొత్తికడుపూ ప్రతి అరనిముషానికి ఒకసారి ఎగిసిపడుతున్నాయి.

లోయ ప్రాంతంలా ఉన్న ఆమె నాభి మధ్యలో చిక్కుబడిపోయిన నీటిబొట్లు ముత్యాలుగా మారి క్రిందకు జారిపోయాయి.

అయితే... అతను అవేవీ గ్రహించడం లేదు. తాత్కాలికంగా కోమాలోకి జారిపోతున్న ఆమెను మామూలు స్థితిలోకి తీసుకురావడం ఎలా అని ఆలోచిస్తున్న అతడు ముందుగా ఆమె అరచేతులూ, అరికాళ్లను గట్టిగా రుద్దాడు.

ఆమె కాస్త వెక్కిపడినట్లు చేసింది.

అతను మరో ఆలోచన చేయకుండా రెండు నిముషాలపాటు ఆమె గుండెల్ని తన రెండు చేతులతో గట్టిగా మర్దించాడు. ఆ తర్వాత క్రింద తన గదికి పరుగెత్తాడు. టేబుల్ సొరుగులో నుండి రెండు మాత్రల్ని వెతుక్కొని అదే వేగంతో మళ్లీ పైకొచ్చాడు. గ్లాసులో కాసిని నీళ్లు తీసుకొని మాత్రల్ని అందులో కలిపి, అతి కష్టంగా ఆమె గొంతులోకి జారవిడిచాడు.

అనంతరం ప్రక్కనే తగిలించి ఉన్న నైటీ తీసుకొని ఆమె శరీరానికి తొడిగాడు నెమ్మదిగా. ఆ తర్వాత క్రిందకొచ్చి డాక్టర్కు ఫోన్ చేశాడు.

అయితే ఇదంతా చేస్తున్నప్పుడు అతనిలో ఏ భావాలూ లేవు. సుశిక్షితుడైన సైనికుడిలా అతడు తన పని చేసుకుపోయాడు.

పది నిముషాల్లో డాక్టర్ వచ్చాడు. మూడు ముక్కల్లో జరిగిన విషయం చెప్పి ఆమె ఉన్న గది వైపు చూపించాడు రాఘవ. డాక్టర్ లోనికెళ్లి సరిగ్గా ఐదు నిముషాల తర్వాత బయటకొచ్చాడు. అప్పటికే ఆమె కోలుకుంటోంది.

అతడు రాఘవ దగ్గరగా వచ్చి ''ఏం చదువుకుంటున్నావు?'' అన్నాడు.

రాఘవ కాస్త తటపటాయించి- ''మెడిసిన్ ఫైనలియర్'' అన్నాడు.

డాక్టర్ అతన్ని అభినందిస్తున్నట్లుగా భుజం తడుతూ- ''నువ్వు ప్రాథమికంగా అలాంటి ప్రయత్నం చేసి ఉండకపోతే ఆమె పరిస్థితి కష్టంగా మారేది'' అతను వెళ్లబోతూ ''ప్రమద నీకోసం చూస్తోంది'' అని బయటకు నడిచాడు.

రాఘవ కాస్త ఆందోళనగా ఆమె గదివైపు కదిలాడు. బెడ్ మధ్యలో కూర్చొని వున్న ప్రమద మంచులో తడిసిన ముత్యంలా ఉంది. అప్పటికే డాక్టర్ ఆమెకు అన్నీ చెప్పినట్లున్నాడు.

అతను లోనికి అడుగుపెట్టి- ''ఇ..ఇప్పుడు ఎలా ఉంది?'' అన్నాడు.

ముందామె అతని మొహంలోకి చూడడానికి కొంత ఇబ్బంది పడింది. తర్వాత ఫరవాలేదన్నట్లు తలాడించింది.

అయితే ఆమె క్షణంలో తేరుకొని అతని కళ్లల్లోకి చూసింది. అతనిలో ఏ భావాలూ లేవు. అంతవరకూ అసలేమీ జరగలేదన్నంత నిశ్చలంగా..నిర్మలంగా ఉన్నాడతను.

ఆమె కళ్ల ముందు గుణధీర్ మెదిలాడు. పెళ్లి నిశ్చయమయ్యాక కూడా తన ఇంట్లో పనిమనిషితో పొర్లుతూ పట్టుబడిన అతను... అతనన్న మాటలు ''ఇదంతా సర్వసాధారణం ప్రమదా! ఇంట్లో ఎవరూ లేని ఏకాంత వేళ..పరువాలు కురిపించే ఏ కాంత కనిపించినా ఊరుకునే మగాడెవడుంటారు?'' తనకు కాబోయే భర్త అంత తేలికగా తన్ను తాను సమర్థించుకున్న వైనం గుర్తొచ్చింది.

ఇప్పుడు..ఆమె చూసిన పదేళ్ల పాశ్చాత్య సంస్కృతి ముందు హిమసమున్నతమైన ఈతని వ్యక్తిత్వం...

ఆమెలో క్రమంగా ఓ నిర్ణయం రూపుదిద్దుకుంది.

అంతే! మరో వారంలో ప్రమద రాఘవల పెళ్లి జరిగిపోయింది.

★ ★ ★

తలుపుదగ్గర చిరు అందెల సవ్వడి వినిపించడంతో రాఘవ ఈ లోకానికొస్తూ వెనుదిరిగి చూశాడు.

ద్వారం దగ్గర..రసిక జనుల హృదయాల్ని గతులు తప్పించే సొగసులు సొంతం చేసుకున్న నారీ లలామ..నడిచి వచ్చిన రతీదేవిలా..ప్రమద.

అతనిలో అప్పటివరకూ కనిపించని తమకం ఒక్కసారిగా పెల్లుబుకుతుంటే ఊహించని విధంగా ఆమెను రెండు చేతులతో ఎత్తి బెడ్పైకి చేర్చాడు.

అతనిప్పుడు అనామకుడిలా..అమాయకంగా లేడు. శృంగార సామ్రాజ్యపు రారాజులా ఆమె శరీరం మీది ఒక్కో వస్త్రాన్ని తొలగిస్తున్నాడు.

ఆశ్చర్యపోతున్న ఆమె నెమ్మదిగా అంది. ''రాఘవా! నీ మేనమామ కూతుర్ని. ఆరోజు ఇంతటి సౌందర్యదేహం మీద నూలుపోగు కూడా లేకుండా చూశావు, స్పృశించావు. నీలో ఎలాంటి భావాలూ కలుగలేదా?'' అంది కాస్త సిగ్గుపడుతూ.

అతను ముక్తసరిగా ''లేదు!'' అన్నాడు.

ఆమె విచలితయై ''ఏ..నా శరీర సౌందర్యం..అంత అనాకారంగా తోచిందా?'' అంది.

అతను తను నిమగ్నమైన పనిలో నుండి ఏకాగ్రతను సడలించకుండానే అంతే స్పష్టంగా అన్నాడు. ''ఏ స్త్రీయైనా..ఎలాంటి దేహమైనా ఆ పరిస్థితుల్లో చూడాల్సింది శరీర సౌష్టవం కాదు. ఆపద నుండి గట్టెక్కించే పరిష్కార మార్గం. ఆ నిలకడా, నిశ్చలత్వం లేకపోతే ఏ వైద్యుడూ తన వృత్తిలో రాణించలేడు.

ఆ సమయంలో నేను నా వృత్తిధర్మం నిర్వహించాను''

ఆమె విస్తుబోతూ ''మరి ఇప్పుడో..?!'' అంది.

''భర్తగా నా ధర్మం నిర్వహించబోతున్నాను'' అతను ఆమె హృదయతంత్రుల్ని మీటాడు.

ఆమె వికసిత కుసుమంలా పులకరిస్తూ ''బావా!'' అంది.

అతను భ్రమరమై ఆమెను ఆక్రమించుకుంటున్నాడు.

☆